# P.R.T.U.

## ఉపాధ్యాయుల బదిలీలు - 2013 - మార్గదర్శకాలు

**(ప్ర. ఉ. సంఖ్య. 33 విద్య, తేది 2-5-2013 మరియు**

రాష్ట్రములోని పంచాయితీరాజ్, ప్రభుత్వ పాఠశాలలలోని ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల బదిలీలను క్రమబద్ధం చేయుటకు సాధారణ నిబంధనలను రూపొందిస్తూ రాష్ట్రప్రభుత్వం జి.ఓ. నెం. 33 తేది 2-5-2013 ద్వారా సమగ్రమైన ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యాయుల బదిలీలు అన్నీ కౌన్సిలింగ్ విధానం ద్వారా క్రింది తెలిపిన కమిటీలచే జరుపబడును. ప్రస్తుతం పనిచేయుచున్న మేనేజ్‌మెంట్ పరిధిలోనే బదిలీలు జరుపబడును. మెంబరు సెక్రటరీలు ఉత్తర్వులు జారీచేస్తారు.

| యాజమాన్యము | ప్రధానోపాధ్యాయులు | ఇతర ఉపాధ్యాయులు |
|---|---|---|
| ప్రభుత్వ | జె. డి. స్థాయి రాష్ట్రపరిశీలకులు మరియు డి .యి.ఓ., మరియు ఆర్. జె.డి. మెంబరు సెక్రటరీగా గల జోనల్ కమిటీ | కలక్టర్, సి.యి.ఓ. మరియు డి.యి.ఓ. మెంబరు సెక్రటరీగా గల జిల్లా కమిటీ |
| పంచాయితీరాజ్ | జడ్.పి.స్పెషల్ ఆఫీసర్, కలక్టర్ సి.యి.ఓ. ఆర్.జె.డి. మెంబరు సెక్రటరీగా గల జిల్లా కమిటీ | స్పెషల్ ఆఫీసర్,కలక్టర్, సి.యి.ఓ. మరియు డి.యి.ఓ. మెంబరు సెక్రటరీగా గల జిల్లా కమిటీ |

**I తప్పనిసరి బదిలీలు ఎవరికి?** 1. ది. 1-7-2013 నాటికి ఒక పాఠశాలలో, పాఠశాల అప్‌గ్రేడేషన్/ విభజన ముందు మరియు తర్వాత 8 సంవత్సరముల సర్వీస్(అన్నికేడర్‌లతో కలిపి) పూర్తిచేసినవారిని విధిగా బదిలీచేస్తారు. అయితే కౌన్సిలింగ్ తేదీనుండి రెండు సంవత్సరములలోపు పదవీ విరమణ చేయబోవువారిని వారు కోరుకుంటే తప్ప బదిలీచేయరు. 2. 50 సంవత్సరముల వయస్సుకంటే తక్కువ వయస్సుకలిగి బాలికల పాఠశాలలో పనిచేయుచున్న పురుష ఉపాధ్యాయులను కూడా విధిగా బదిలీ చేయుదురు. 3. యస్.యస్.సి. పరీక్షలలో 10% కంటే తక్కువ ఫలితాలు సాధించిన వారిని కేటగిరీ -4 పాఠశాలలకు బదిలీచేయుదురు. 4. రేషనలైజేషన్‌లో పోస్టుల సర్దుబాటు నేపధ్యములో మిగులు ఉపాధ్యాయులుగా గుర్తించబడిన కేడర్ జూనియర్ ఉపాధ్యాయులు లేక ఐఛ్ఛికముగా బదలాయింపుకు సిద్ధమైన సీనియర్ ఉపాధ్యాయులు. వీరందరు బదిలీ కొరకు విధిగా ఆన్‌లైన్‌లో షెడ్యూల్ తేదీలలో దరఖాస్తు చేసుకోవాలి. అట్లు చేసుకోనియెడల కౌన్సిలింగ్ అనంతరము మిగిలిన ఖాళీలున్న పాఠశాలలకు పోస్టింగ్ చేయబడతాయి.

**II బదిలీలకు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు**? ది. 1-7-2013 నాటికి 2 సంవత్సరముల పాఠశాల సర్వీసు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

**III బదిలీ దరఖాస్తులు ఎలా పంపుకోవాలి**? **www.dseap.gov.in/ www.aponline.gov.in/www.gunturbadi.com** ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. ప్రింట్‌అవుట్‌ను హెచ్.యం./యం.యి.ఓ./డివై.యి.ఓ.లకు సమర్పించి వివరాలను సంబంధిత రికార్డుతో వెరిఫైచేయించుకోవాలి. పొరపాట్లను చెక్‌లిస్ట్‌లద్వారా డి.యి.ఓ. కార్యాలయానికి తెలియపరచాలి. దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవపత్రాలను(లేటెస్ట్‌వి) జతచేయాలి.

**IV ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ ఎలా కేటాయిస్తారు**?

1. 20% పైబడిన హెచ్‌ఆర్‌ఏ ఉన్న 1వ కేటగిరీ ప్రాంతాలకు సంవత్సరానికి 1 పాయింట్.
2. 14.5% హెచ్‌ఆర్‌ఏ కలిగిన 2వ కేటగిరీ ప్రాంతాలకు సంవత్సరానికి 2 పాయింట్లు
3. 12% హెచ్‌ఆర్‌ఏ కలిగిన 3వ కేటగిరీప్రాంతాలకు సంవత్సరానికి 3 పాయింట్లు
4. 12% హెచ్‌ఆర్‌ఏ కలిగిన, ఎటువంటి రోడ్డు సదుపాయం(**All weather road**) లేని 4వ కేటగిరీప్రాంతాలకు సంవత్సరానికి 5 పాయింట్లు (2012 జూన్‌లో 4వ కేటగిరీగా గుర్తించిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఆ ప్రాతిపదికనే పాయింట్లు కేటాయిస్తారు. పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌నుండి సమాచారం తీసుకొని జిల్లా కలెక్టరు 4వ కేటగిరీ పాఠశాలలను ప్రకటిస్తారు).
5. ప్రతి 1 సంవత్సరము సర్వీసుకు అర (0.5)పాయింట్ చొప్పున ఉపాధ్యాయుల అన్నికేడర్‌ల మొత్తం సర్వీసుకు పాయింట్లు కేటాయిస్తారు.

**V అదనపు పాయింట్స్ ఎలా కేటాయిస్తారు**?

1. గుర్తింపు పొందిన ఉపాధ్యాయసంఘాల రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు 10 అదనపు పాయింట్లు.
2. అవివాహిత మహిళా టీచర్లకు 10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు.
3. భార్య/భర్త ప్రభుత్వ ఉద్యోగులైతే (ఎయిడెడ్/ప్రభుత్వరంగ సంస్థల వారు కూడా)10 అదనపు పాయింట్లు కేటాయిస్తారు. అయితే ఈ సదుపాయం 8 ఏళ్ళలో ఒకసారి ఇద్దరిలో ఎవరో ఒకరు మాత్రమే వినియోగించుకోవడానికి అనుమతించబడును. భార్య/ భర్తకు సమీప పాఠశాలలకు మాత్రమే కౌన్సిలింగ్‌లో అనుమతించబడును.
4. యన్.సి.సి. ఆఫీసర్‌గా పనిచేయుచున్న టీచర్లకు 10 పాయింట్లు,
5. జాతీయ/ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు వరుసగా 15/10 పాయింట్లు ఏదో ఒకదానికి మాత్రమే కేటాయిస్తారు.
6. 100% విద్యార్థులను చేర్పించి, డ్రాపౌవుట్ రేటు తగ్గించినవారికి, రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చువారికి, ఆర్వీయం యస్. పి. డి. ఇచ్చిన ధృవపత్రము ఆధారముగా 10 పాయింట్లు ఇవ్వబడును
7. ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు నేపధ్యములో ఒక పాఠశాలలో 8 సంవత్సరముల సర్వీస్ పూర్తికాకుండానే మరోక పాఠశాలకు నిర్భంద బదిలీ జరుగువారు తప్పనిసరిగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి. వారికి 10 పాయింట్లు కేటాయిస్తారు. ప్రస్తుత పోస్టుకు బదిలీ అయ్యేటప్పుడు పొందిన ప్రాధాన్యత (వ్యాధులకు, అంగవికలురకు, చట్టబద్ధముగా విడాకులు పొందిన మహిళా ఉపాధ్యాయినులకు,ఇచ్చేవి) భార్య / భర్త ప్రభుత్వ ఉద్యోగులైనచో ఆ పాయింట్లు, అవివాహిత టీచర్లకు ఇచ్చే 10 పాయింట్లు 8 సంవత్సరములు నిండకపోయినా ఇవ్వబడును. అయితే పూర్వపు పాఠశాల సర్వీస్ పాయింట్లు ఇవ్వబడవు. ప్రస్తుత పాఠశాల సర్వీస్ పాయింట్లు మాత్రమే ఇవ్వబడతాయి.
8. బదిలీలో ఇరువురు లేక అంతకంటే ఎక్కువ ఉపాధ్యాయులకు సమానమైన పాయింట్లు వచ్చిన సందర్భములో ఆ కేడర్‌లోని సర్వీసు సీనియార్టీకి ప్రాధాన్యత ఇస్తారు.(అంగవికలురైతే ఆర్థో, గుడ్డి, చెవిటి క్రమములో ప్రాధాన్యత ఇవ్వబడును).

**9. మైనస్ పాయింట్లు :** అనధికారముగా పాఠశాలకు గైరుహాజరగువారికి, సిలబస్ పూర్తిచేయనివారిని, సక్రమముగా పాఠశాలకు హాజరుకానివారిని ఆర్వీయం యస్. పి. డి. గుర్తించిన సందర్భములో సదరు ఉపాధ్యాయులు పొందిన మొత్తం పాయింట్లనుండి 10 పాయింట్లు తగ్గించబడును.

**VI. కౌన్సిలింగ్‌లో ప్రాధాన్యతాక్రమము:** -కౌన్సిలింగ్‌కు ఉపాధ్యాయులను వారికి వచ్చిన ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్ల ఆధారముగా క్రింది ప్రాధాన్యతాక్రమములో పిలుస్తారు.

ఎ) 70% పిహెచ్ గలవారిని బి) వితంతువులను, సి) చట్టబద్ధముగ విడాకులు పొందిన మహిళలు, డి) కేన్సర్/ఓపెన్‌హార్ట్ సర్జరీ/న్యూరో సర్జరీ/బోన్ టి.బి./కిడ్నీ మార్పిడకి లోనైనవారు, ఇ) మానసిక వైకల్యము కలిగి చికిత్స పొందుతున్న పిల్లలుగలవారిని, యఫ్) జువెనైల్ డయాబెటిస్/పుట్టుకతో గుండెలో రంధ్రములు కలిగి చికిత్స పొందుతున్న పిల్లలుగలవారు, (ఎ నుండి యఫ్ వరకు ప్రాధాన్యతను 8 సంవత్సరములకు ఒకసారి మాత్రమే ఇవ్వబడును. వీరిలో పి.హెచ్./వితంతువులు/చట్టబద్ధముగా విడాకులు పొందిన వారు తప్ప మిగిలినవారు సంబంధిత సర్టిఫికెట్‌ను తాజాగా సమర్పించవలెను. ) జి) ఇతరులు. (యన్.సి.సి. ఆఫీసర్లగా విధులు నిర్వహించువారిని ఇతర పాఠశాలలో యన్.సి.సి. యూనిట్ లేకపోతే నూతన పాఠశాలలో యన్.సి.సి. యూనిట్ ప్రారంభించవలెను.

**VII. కౌన్సిలింగ్‌లో ఖాళీల ప్రదర్శన:** -కౌన్సిలింగ్ తేదీ నాటికి ఉన్న clear, ఎనిమిది సంవత్సరముల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయుల ఖాళీలు, రేషనలైజేషన్‌లో నూతనముగా బదలాయింపు జరుపుటవలన ఏర్పడిన ఖాళీలు, మరియు కౌన్సిలింగ్ ప్రక్రియలో వచ్చిన ఖాళీలు ప్రదర్శిస్తారు. సెలవు వేకెన్సీలను ప్రదర్శించరు. 8 సంత్సరముల సర్వీసు నిండిన ఉపాధ్యాయులు అదే గ్రామములోని పాఠశాలను కౌన్సిలింగ్‌లో కోరుకొనరాదు. పట్టణము, నగరమునకు ఈ నిబంధన వర్తించదు.

**VIII. బదిలీలపై అభ్యంతరాలు:** -బదిలీలపై ఏవైనా అభ్యంతరాలున్నట్లయితే 10 రోజులలోగా ఆర్.జె.డి.గారికి అప్పీలు చేసుకోవాలి. 30 రోజులలోగా ఆర్.జె.డి.పరిష్కరించకపోయినచో పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుకు అప్పీలు చేసుకొవాలి.

**IX. బదిలీల అనంతరము నూతన పాఠశాలలో ఎప్పుడు చేరాలి?:** -కౌన్సిలింగ్ మరునాడు పాత పాఠశాలలో రిలీవ్ అయి నూతన పాఠశాలలో చేరాలి. బదిలీలలో పాఠశాలను వదిలి వెళ్ళేటప్పుడు 50% పోస్టులలో ఉపాధ్యాయులు పనిచేస్తుంటేనే రిలీవ్ చేయబడుదురు. సీనియారిటీ ప్రాతిపదికపై రిలీవ్ చేయబడతారు. సింగిల్ టీచర్ బదిలీ కోరుకుంటే ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడు వచ్చేవరకు రిలీవ్ చేయబడరు. ఇద్దరు టీచర్లున్న పాఠశాలలో ఇద్దరు బదిలీ అయితే ప్రత్యామ్నాయ టీచర్ రాకుంటే వీరిలో సీనియర్‌ను రిలీవ్ చేస్తారు. అదేవిధముగా ముగ్గురు/నలుగురు టీచర్లున్న పాఠశాలలో ప్రత్యామ్నాయ టీచర్ రాకుంటే వీరిలో ఇద్దరు సీనియర్లను బదిలీ చేస్తారు. అదేవిధముగా పదకొండుమంది టీచర్లుంటే ఆరుగురు జూనియర్లను ప్రత్యామ్నాయ టీచర్ వచ్చేంతవరకు రిలీవ్‌చేయరు.

**XI.** షెడ్యూల్ : ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపుకొను తేదీ : మే 3 నుండి 7 వరకు, తాత్కాలిక జాబితా ప్రకటన మే 8, అభ్యంతరాలు మే 9. కౌన్సిలింగ్ మే 11 నుండి 15 వరకు.

**XII. బదిలీల నిబంధనలలో అసంబద్ధాలు:** - 1) భార్య భర్తలలో ఒక్కరికి మాత్రమే 8 సంవత్సరాల ప్రాతిపదికపై 10 పాయింట్లు పొందాలనే నిబంధన, శాశ్వతముగా వారికి ఎడబాటును చేకూర్చు,ను. 2) పదవీ విరమణకు రెండుసంవత్సరాల సర్వీస్‌కన్నా తక్కువున్నవారికి 10 ప్రాధాన్యతా పాయింట్లు గతంలో వలె ఇవ్వాలి. 3. రేషనలైజేషన్‌లో నిర్భంద బదిలీ పొందువారికి (8 సం॥ సర్వీస్ నిండకపోతే) ప్రస్తుత పాఠశాలకు బదిలీ అయిన సందర్భములో ఇచ్చిన స్టేషన్ సర్వీస్‌కు ఇచ్చిన ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లు ఇవ్వాలి.


ఉద్యమాభినందనలతో

**సి.వి.యస్. మణి,**
**జిల్లా అధ్యక్షుడు,**
సెల్ : 98494 70886

**డి. శ్రీనివాసరెడ్డి,**
జిల్లా ప్రధానకార్యదర్శి,
సెల్ : 94934 45710


PRTU